Regd No. N. 45 M. 3813

గోలకొండ పత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైద్రాబాదు దక్కన్ ● స్వభాను వైశాఖ బ॥ ౧ ౧౪-౫-౧౯౪౩ గురువారము ● సంచిక ౪

సారస్వత సమావేశము

గోలకొండయొక్క ౧౧.౫.౪౩నాటి సంచికలో మన్నిక్షులగు ఆంధ్రసారస్వత సేవకులవలన ప్రకటింపబడిన విజ్ఞాపనమును సంభావించి చాలసంతోషించితిని. నాదు హైదరాబాదునగరమున ఆంధ్రసారస్వత సమావేశము జరుపు సంకల్పము ఉదాత్తము.

మనరాష్ట్రమున ఆంధ్రసారస్వతసేవయవసరము చాలకలదు. ఆంధ్రమహాసభ ఈకార్యమును నిర్వహించుటకు సాధ్యము కాజాలదు. ఆంధ్రోద్యమారంభమున గ్రంథాలయ స్థాపనమునందు కొంతవరకే పనిజరిగినమాట నిజమే కాని మహాసభయొక్క ప్రస్తుతక్షేత్రము భిన్నముగా ఏర్పడవలసి వచ్చినది. కనుక నిజాంరాష్ట్రమున సారస్వతసేవచేయువారు ప్రత్యేకముగా చేయుసంస్థనేర్పరచుకొనుట ఆవశ్యకమనియే నాతలంపు.

మనరాజ్యమున నగరములోను జిల్లాలలోను ఆంధ్రసాహిత్యమునందు అభిరుచిగలవారు చాలమంది యున్నారు. నాయువక సోదరులలో — ముఖ్యముగా విశ్వవిద్యాలయ పట్టభద్రులలో — ఈవిషయమున అభినివేశముగలవారు పలువురు ఉత్సాహముతో పనిచేసినచో ఎంతోలాభము కలుగగలదు. ముఖ్యముగ ఇప్పటిపరిస్థితులలో సారస్వతవ్యాప్తి మనరాష్ట్రమున నుండదగుసేవకులు ధన్యులని భావించుచున్నాను.

కనుక ఆంధ్రసోదర సోదరీమణులు ఉత్సాహముతో సారస్వతసమావేశమున పాల్గొని తమకర్తవ్యమును నెరవేర్చెదరుగాక!

మాడపాటి హనుమంతరావు.
౧౭-౫-౪౩

నిజాంరాష్ట్ర దశమాంధ్ర మహాసభ

శ్రీ కొండావెంకటరంగా రెడ్డి అడ్వకేటుగారి

—॥ అధ్యక్షతన ॥—

మరియు

మహిళా మహాసభ

శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారిగారి

—॥ అధ్యక్షతన ॥—

స్వభానుసం॥ర వైశాఖబ॥ ౪, ౫, ౬ ఆది, సోమ, మంగళవారము సరియగు ౧౬, ౧౭, ౧౮ తీరు ౧౯౪౩ఫ ౨౩, ౨౪, ౨౫ మే ౪౩ తేదీలయందు **రెడ్డిహాస్టల్** (హైద్రాబాదు) ఆవరణయందు జరుగును.

మహాసభ ప్రథమసమావేశము ౧౬ తీరు ఆదివారము సాయంత్రము ౬ గంటలనుండి ఆరంభమగును. అందరును పాల్గొన ప్రార్థితులు.

సూచన:— ప్రేక్షకులకు మూడురోజులకు రుసుము ౦-౮-౦ మాత్రమే.

వాక్టసు జైసూర్య
ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

రావి నారాయణ రెడ్డి
ప్రధాన కార్యదర్శి.

మొహినాబాదు బీకరురోడ్డు

మొహినాబాదునుండి బీకరురోడ్డు, రూ ౬౦,౦౦౦లతో సామాన్యఖర్చుతో వేయుటకై నిర్ణయించబడెను. (స్వ.వి.)

తాలూకాఫస్టక్లర్కు బహదూర్ ఖ్యాజాగారు ఇప్పుడు సమావేశమందు రైలుబండిలో ప్రయాణాలు సాగించుచున్నారని తెలియుచున్నది.

[illegible]

గంభీరావుపేట

(స్వ.వి.) ౬ తేది ౧౯౪౩ఫ.

ఈగ్రామమునిరిసిల్లతాలూకాలో చేరినది. సిరిసిల్లతాలూకాలో అన్నిటికంటె పెద్దగ్రామము. ఐదువేలజనాభా గలది. సిరిసిల్లకంటె పెద్దగ్రామము. ...

[illegible]

ఈకలు శుభమువు మాలకారులు లేనిల సంసాది సేవారు, అవసానము మొదలున్న వారి స్వంతపనులే చేయవలయును.

ఆంధ్రహిందూ కాన్ఫరెన్సు

"హిందూమహాసభవారిచే ఆంధ్రహిందూ కాన్ఫరెన్సును పోస్టుపోనుచేసియున్నారు. ... దూరాన్ని కేన్సరు విజయవంతముగానమర్పుటకై కావలసినసంఘాలను ప్రోత్సహించియున్నారు. తెలంగాణాజిల్లాలందు ప్రచారానికై ప్రచారకులు నియమించినారు. వరంగల్ జిల్లాలో సంపూర్ణ సహకారములభించు వారి ప్రచారకార్యము సఫలమగునని వారు విశ్వసించుచున్నారు. శ్రీయుత వాడాలలు ఇట్టి సంపూర్ణసహాయోగము చేయాలియున్నది."

వి. శివనరసింహారావు,
కార్యదర్శి.

దస్తర్ వికాలత్ మార్పు

వకాలతునామాల స్టాంపులు నల్లగొండ యొక్క ప్రత్యేకంగా తీసుకొనబడెను. వికాలతునకొరకు హైద్రాబాదునుండి మున్సిఫు కోర్టులో ప్రత్యేకముగా కచేరీకాంతు ఏర్పాటుచేసియున్నారు.

రాజకీయ గ్రంథములు

1.	మనలెనిన్	0- 7-0
2.	ఫేసిస్టు ప్రతికూలగీతాలు	0- 7-6
3.	గెరిల్లా	0- 7-6
4.	చైనాగెరిల్లాయోధులు	0- 6-6
5.	రెడ్ ఆర్మీ	0- 5-0
6.	లెనిన్ జండాక్రింద	0- 4-0
7.	సోవియట్ స్త్రీ	0-15-0
8.	పారిస్ కమ్యూన్	0-10-0
9.	సోవియట్ జీవనలీలలు	0- 4-0
10.	జపాను సామ్రాజ్యకాంక్ష	0-11-6
11.	నేలదున్నేరు	1- 9-0
12.	రాము నేను	1- 9-0
13.	ప్రభుత్వాసనము, సన వికసనము	0-12-6
13.	చైనా జాతీయోద్యమము (రెండుభాగములు)	2- 8-0
15.	అమెరికాసంయుక్త రాష్ట్రములు	2- 0-0
16.	ఫ్రెంచిస్వాతంత్ర్యవిజయము	2- 0.0
	ఆరోగ్యగ్రంథాలు:-	
	ఖాదీ	0 1-2
	పెన్సిలిన్	0-1-2
	ఆమ్లమంతకము, వాపోపులు	0-1-2
	ప్రతిఫలము	0-1-2
	కాలేజీ	0-1.2

పోస్టేజి ప్రత్యేకము

మాడరన్ బుక్ డిపో
సుల్తానుబజారు, హైదరాబాదు దక్కన్
(Andhra)

మాతృభాషలో విద్య

హైద్రాబాదు విద్యామహాసభ కార్యనిర్వాహకవర్గ సమావేశమువారు ఇప్పుడు హైద్రాబాదు ప్రభుత్వమువలన సమస్త పాఠశాలలోని ఉర్దూ నిర్బంధవిధానమును నిరసనము తెలియజేయుచు నిర్ణయము చేసియున్నారు.

విద్యావ్యాప్తిలో సేకర సమష్టి దృష్టితోను చూచిన ఇప్పుడు ఉర్దూమాధ్యమ ప్రకారము ఉర్దూద్వారా సెకండరీ విద్యచెప్పించుటచేత విద్యావ్యాపకమంతా నిరసన.

ఉస్మానియా విద్యాపీఠములోని కళాశాలలలోను నిజాంకాలేజీలోను విద్యార్థులను చదివిగా తీసికొనరు. ఇప్పుడు 33 ఉ. హైస్కూల్లు ఇంగ్లీషు హైస్కూల్లు. అందుచేత ౧౦౦౦ మందివరకు విద్యార్థులు బయటి కళాశాలలలోనే చదువుచున్నారు. వారు ఇంగ్లీషుద్వారా విద్యనేర్చుచున్నారు. ఇప్పుడు ఉర్దూనిర్బంధము చేయుటచేత వారికి మూడు భాషలు తప్పనిసరిగా నేర్చుకొనవలసివచ్చును. ... బ్రిటిషిండియాలో మాతృభాషలలో ప్రధానముగా విద్యనేర్చి తర్వాత ఇంగ్లీషును నేర్చుకొనుచున్నారు. ఇప్పుడు ఇంగ్లీషుద్వారా రాష్ట్రమందు ౧౦,౦౦౦మంది విద్యనేర్చుచున్నారు. ... మాతృభాషలో విద్యనేర్పించు విధానమును ప్రభుత్వమంగీకరించినచో ...

ఆంధ్రమహాసభ
గ్రామకమిటీ స్థాపన

ఈతీరు ౨౦ తేది శుక్రవారం సాయంత్రము నేలకొండపల్లి శ్రీవిరాట్రామాంధ్రభాషానిలయమునందు గ్రామప్రాథమిక సభ్యులసమావేశము సాకేరుపట్టి అధ్యక్షులగు శ్రీమండవ వెంకటరామయ్యగారి అధ్యక్షతన సమావేశమై "నేలకొండపల్లి గ్రామకమిటీ"ని స్థాపించవలెనైనది. యీక్రిందివారు కార్యనిర్వాహకులుగా ఎన్నుకొనబడిరి.

అధ్యక్షులు — కేవల్ రామసింగుగారు

కార్యదర్శి — పెండ్యాల నీలకంఠరావుగారు

సభ్యులు — [౧] పొన్న అనంతరామయ్య [౨] నూతక్కి వెంకటరత్నం [౩] కల్లూరు నారాయణ [౪] రామపుణి విశ్వనాథ [౫] గొట్టిపాటి రామశాస్త్రిగార్లు ఇట్లు

పెం. నీలకంఠరావు.
కార్యదర్శి, నేలకొండపల్లి గ్రామకమిటీ.

దేశమునకంతకు (పశ్చిమరాష్ట్రాలలో తెలుగు కన్నడము మరాఠీభాషలలో) ప్రధానముగా విద్యచెప్పించుచున్నారు. అందుచేత హైద్రాబాదులోని ఖాస్టీబర్లలో మాతృభాషలో విద్యచెప్పించుటకై పూనుకొనవలెను. ఈరాష్ట్రములోని భాస్టీబర్లు కొందరు మాతృభాషలకు స్థానమియ్యలేదు. ప్రభుత్వమువారు వారికి అనుమానం తీర్చవలెను. ... వారును విద్యార్థులపోషకులును ఈవిషయములో సరియగు ఆందోళనము చేయవలెను. అవసరమగుచో త్యాగము చేయవలసివచ్చును.

శ్రీల ఆరోగ్యము, సౌఖ్యము కొరకు ప్రపంచములో కెల్ల పేరెన్నికగన్న కానుక

హిమాజాల్ స్త్రీల ఆరోగ్యముకొరకు మంచిది. స్త్రీల బహిష్టు ఆగి పోవుట లేక బహిష్టులో క్రమములేని పక్షమున, నిర్జీవ పోవుచున్నచో తీసుకొనుము పై పరీక్ష చేయవలెను. స్త్రీలకేర్పడు వ్యాధులకు ... సనాతన సమయమైన చికిత్స ... మాత్రలు ... హానికరము ... లేదని, ఇదివరలా మనుసుగా పనిచేయునది మరియు నిర్దుష్టమైనది.

దొరకు స్థలము.—
సర్వస్వాధీనమైన అరుణ్ కెమికల్ కం.,
... (దక్కన్)
మరియు ఎల్ల కెమిస్టులవద్ద దొరకును లేక
ఇంపీరియల్ పోస్టుబాక్సు నెం. ౧౨౫,
హైదరాబాదువారితో విచారించుడి.

గోలకొండపత్రిక

స్వభాను సం॥ర వైశాఖ బ॥ ౧ గురువారము

మన విజయము

మన దొరల ఆనందమే మన ఆనందము. వారి దుఃఖమే మన దుఃఖము. వారికీ మనకూ ౧౭౫౭ నాటి ప్లాసీయుద్ధం నుండి లంకె కుదిరింది. ఆనాడు మద్రాసీ సైన్యం సహాయంతో తెల్లదొరలకు అన్నం తినిపించి ప్రాణాలర్పించి బెంగాలును గెలిచెను. ఆనాటినుండియు ఇంగ్లీషు వారి సామ్రాజ్యం భారత దేశంపై ఏకచ్ఛత్రంగా దేదీప్యంగా వెలిగింది. గత యుద్ధంలో మనం ఇంగ్లీషువారికై తెగించి పోరాడితిమి. ఈ యుద్ధంలో ఇంగ్లాండు యుద్ధం ప్రకటించిన మరునాడే మన ఇండియా దొరతనముకూడా కాచుకో అని నాజీపై యుద్ధం ప్రకటించినది. నాలుగేండ్లు ఇక మూడు నెలలకు నిండుతవి. నాలుగేండ్ల కాలములో మన దొరలకు ప్రాణాంతకములగు ఘోరాపాయము ఏర్పడెను! కాని మన దొరలసంగతి మనకు తెలియునిదా? వారు నెపోలియన్‌తో పోరాడినజాతి. ముప్పైయేండ్ల యుద్ధం నూరేండ్లయుద్ధం చేసిన జాతి. వారికున్న భల్లూకపట్టు ప్రపంచంలో ఏజాతికిన్నీ లేదు. హిట్లర్ పోలెండును, ఫ్రాంసును, డెన్మార్కును, హాలెండు, బెల్జియం, నార్వే, గ్రీసు, రొమేనియా, యుగోస్లావియా, దేశాలను అనాంతముగా ఒక ఏకాదశిరథములో కబళించెనుగదా. అప్పుడు ఇంగ్లీషువారుకుంటిగా నేయుండిపోయిరి, ఏమైనా భయపడిరా? ఉపాయాలేమైనా తక్కువ య్యెనా? సాహసం మందగించెనా? లేదు. వారికి అమెరికా రష్యా సహాయంగా వచ్చెను. రష్యాది అంగబలము. అమెరికాది అర్థబలము. అమెరికా భూలోక కుబేరస్థానము. అచ్చటి వీధులలో "వెండియు బైడియు తడబడుచుండును." వారు ప్రతిదినం యుద్ధానికిగాను ౧౦౦ కోట్లరూపాయిల వ్యయము చేయుచున్నారు గదా! ప్రపంచ చరిత్రలో నేటి వరకు ఇంత వ్యయముచేసిన జాతికలదా? అట్టి సహాయసంపత్తితో హిట్లరు కాని, నాజీలుకాని, ఫాసిస్టులుకాని ఎన్నాళ్లు ఢీకొంటారు. వారికి ఈవాదుకాడు ఏ ఇంకా రెండేండ్లకైనా, అపజయముకలుగకపోదు. ఇంగ్లీషువారు నాలుగేండ్లు పటపట కొరుకుచు వేయుచున్నారు. ఈతడవ వారోడిరా వారు ఘన్నులు కారు. వారిగొంతులపై బూటుకాలు పెట్టి పటపట పురుగులను రాచినట్లుగా రాచి పచ్చడి చేసివేస్తామని సంకల్పం. శ్రేష్ఠత వహించిన వైస్రాయి గారు సెలవిచ్చినదికాదా? ఇప్పుడు యుద్ధ పరిస్థితి యెట్లున్నదో ఒక్కింత సింహావలోకనం చేతాము.

యుద్ధం ఆఫ్రికాలోను, యూరోపు ఖండ భూభాగములోను జరుగుచున్నది. రష్యాలో జర్మను యూక్రేనును ఆక్రమించుకొన్నది. అది ఇంకనూ మిగిలియున్నది. గత సంవత్సరం కాకేసిస్ పర్వతములో గెలిచిన భాగములో చాలావరకు జర్మనులు కోల్పోయినారు. అయినా రష్యాకు కష్టస్థితియేయున్నది. అందుచే లినిన్ రెండవరంగమును తెరువ పట్టు పట్టుకొంటున్నారు. గత సంవత్సరము డీఫాప్ అను ఫ్రెంచితీరపు పట్నముమీద ఇంగ్లీషువారు పడిరి. కానిఅచ్చటవారికి అపజయముకలిగి చాలానష్టపడిరి. అటు తర్వాత యూరోపు భూభాగములో కాలుపెట్టుట కష్టమని భావించి ఆఫ్రికాలో జర్మనీ ఇటలీ సైన్యాలనే పూర్తిగా ధ్వంసముచేతామని ౬ నెలల క్రిందట నాడు సైన్యాలకంటే ఎక్కువ వారంతల సైన్యంతో ఆఫ్రికాలోదిగిరి. ఈ ౬ నెలల పోరాటంలో నాజీలు దెబ్బతినిరి. గతవారము అచ్చట యుద్ధం ముగిసెను. ఆఫ్రికాలో శత్రువులు లేకుండా అయిపోయిరి. ఒకటిన్నరలక్ష శత్రుసైన్యాం పై చేయబడ్డారు. రేపు శుక్రవారం మన దేశానికంతా సెలవు. ఆయానందాన్ని మనం అనుభవింపవలెనని బ్రిటిషుప్రభుత్వమువారు సెలవిచ్చిరి. ఇదిసామాన్య జయముకాదు. కాని ఇంతటితో పని పూర్తికానేరదు. జర్మనులు ఆఫ్రికాను ఊరకే అర్థంలేకుండా విడిచినారని అనుకోగూడదు. ఆఫ్రికాలో చిక్కింది. యుద్ధపరికరాలకిచ్చింది. అందుచేత ఇక ముందు ఆఫ్రికాలో సైన్యాలనుపెట్టి వాటికై అవస్థపడేదానికన్న సైన్యాలను యూరోపు తీరాలమీదికే లాగుకొని ఆత్మరక్షణలో నుండుటయే సౌకర్యమని వారుతలచియుంటారు. అంటే యిన్నాళ్లు జర్మనులు ఎగబడివచ్చినవారు (offensive) ఇకముందువారు స్వరక్షణ (defensive)లో నుండగలవారుగా కనబడుచున్నారు. ఈ తడవ యూరోపు చలికాలమువచ్చు వరకు రష్యాలో జర్మనులు విజృంభించవలసియుండెను. కాని అందుకూడా వారు ఈ ఏడు స్వరక్షణములో నుండేటట్లు కనబడుచున్నారు. అట్టివారిని ఓడించుటతొందరగాకాజాలదు. సెనెమప్ అను భవంతిస్యాత యూరోపులో మిత్రసైన్యాలు కాలుపెట్టవలెనంటే సామాన్యమైనపనికాదు. నాలుగేండ్లనుండి జర్మనులు సాధించిన దేశాలనుండి వారిని వెనుకకుతరిమి జర్మనీలో మిత్రసైన్యాలు ప్రవేశించేవరకు జర్మనులు మాటవినే అట్లుకానరాదు. ఈ తడవయుద్ధంలో ఎవరోడితే వారు సర్వనాశనం అవుతారు అని ఉభయపక్షాలవారనే అంటున్నారు. ఇంగ్లీషువారిపక్షాన రూజువెల్టు, చర్చిల్, చాంగ్‌కైషేక్, క్రిప్సు, చర్చిల్ మున్నగు అధికారవర్గం వారంతా జర్మనీతో రాజీకాము వారు నాశనం అని శత్రుసన్యాసంచేసి బూడిదిప్పూసుకొని ఒంటికాలిపై నిలబడి రక్షరక్షఅని వేడినదాక చూచుకొనుము కాని అంతవరకు మా ... అని ప్రపంచాని కంతా చాటుతున్నారు. ఇప్పుడు యూరోపుయుద్ధం ముంచుకపడింది. (stalemate) ఉభయపక్షాలవారు న్నూ ముస్తాదులతోను ... విమానాలు బయుఫాలను ... కొట్టు పట్టణాలు ... యుచు నేయుచున్నారు. అవన్నీ ప్రయోగము అయినవాడు ప్రళయాంతాకంటా ... ప్రపంచాన్ని ముంచివేస్తాయి. ... ఇంకా ఎన్నడూ ... సైనా ఇంకికి సెలవు చిటీలుంచినను ఎవరూ కాలంలో సైనా విన్నారా? ఏంఏకు భవిష్యోత్తర పురాణములోనైనా వ్రాయకపోయిరి!

ఇది యూరోపుకథ. యూరోపులో తెల్లజాతులంతా నేటివరకు రంగుజాతులను అనగా నల్లని, ఎర్రని, పచ్చని, గోధుమవన్నె, చామనచాయవన్నెలు కల నీగ్రోలు, హిందూస్థానీలు, రెడ్డిండియనులు, చీనీలు, మొదలైనవారంతా మా షికారీజంతువులేయని భావించి వారిని పరిపాలించుచూవచ్చినారు. వారికి ఒక పోటీదారు జపానుపుట్టినాడు లేచి కూర్చున్నాడు, ఏషియా ఏషియావారికే ఉండవలెను. తెల్లవారికిక్కడేమిపని. మనంమనం రంగుజాతులవారం సరిపెట్టుకొందాముఅనిఒకసిద్ధాంతాన్ని లేవదీసి దానికి బాంబులు, తుపాకులు, విమానాలు, ఓడలు చక్కబలంగాఏర్పాటుచేసి హాంకాంగుదగ్గర మొదలుపెట్టి ఫిలిప్పైన్ హవాయిదీవులు, తూర్పు ఇండియా దీవులు అన్నీకబళించి బర్మానుఖయా, సింగపూరు దేశాలనుగెలిచి ఇండియాసరిహద్దుమీద వీరవిహారంచేస్తున్నాడు. ఈజపానువానిపని హిట్లరు పని పట్టించినతర్వాత చాగాపట్టించుతామని మనదొరలంటున్నారు. అంత కాలమాగకూడదుఇప్పుడే కావలెను అని మరికొందరంటున్నారు. బహుశా వారి విషయాన్ని ఆలోచించే దానికే చర్చిల్ ప్రధాని అమెరికాకు వెళ్ళినాడు మనవేవెల్ దండనాయక శిఖామణియు అమెరికాకు వేంచేసినారు. వారుమహా సంకల్పములోనున్నారు. ప్రపంచాన్నే స్వాధీనపరచి మహాదాలోచనలో నిమగ్నులైనారు. త్వరగా వారి నిర్ణయములు బయటపడగలవు. కాని మనకిప్పుడు స్థూలముగా కనబడేదేమనగా ఆలస్యమయ్యేకొద్దీ జపానువాడు బాగా గెలిచిన దేశాలలో పీకమువేసు ... నుంటాడు. గెలిచినదేశాలలో పెట్రోలు, టిన్, నూనెలు, లోహాలు మున్నగు సాధనసంపత్తి అపారముగానున్నది. అదంతా వ్యర్థమగునా? ఆలస్య మమృతం విషం. మన ఇంగ్లీషువారికి తప్పకుండా తత్ర ... జపానువానితోటి యేమైనాసరే ... పోరాడవలసినదే. ఇదిచాలా దీర్ఘమగు యుద్ధముగానుండును. ముందున్నది ముసళ్ళపండుగ.

ఆంధ్రవాఙ్మయ సేవాసమితి

అయాచిత విరాళము

పాల్వంచలోని ఆంధ్రవాఙ్మయ సేవాసమితి పోషకవర్గసభ్యులను, కవితాప్రియులను వినీతదాతలునగు శ్రీశ్రీ కొండపల్లిగోపాలరావు దేశముఖు, దేశపాండ్యాగారు ౧౦౧రూపాయిల విరాళము నయాచితముగ తలవనితలంపుగనంపి సమితి ఖ్యాతివృద్ధికై వారిదాతృత్వముచూపినందులకెంతయు వందనీయులు. సమితిపోషకవర్గములోనెల్ల సహృదయయముఖ ఆదరించువారు యింకను పలువురుగలరు. యాసురైలాప్రముఖులు ... సమితి సహాయకార్యదర్శులు చంద్రమౌళిశాస్త్రిగారు 'ప్రమోద' సంపుటిని ప్రచురించవలెనని ౧౫౦ మంది సభ్యులనుచేర్చించియు, విరాళములనుప్రోగుచేసియు రచనల నిచి ... అంధ్రకవుల స్పర్ధయు విశేషముగా పాటుపడుచున్నారు.

ఎక్సెల్సియర్ మిడిల్ స్కూలు

ఎక్సెల్సియర్ మిడిల్ స్కూలు అనబడు హైద్రాబాదునగరములో అనేక సంవత్సరాలనుండి విద్యాబోధ జరుపుచున్నది. అదియిప్పుడు తెలుగు జాతీయ మార్కెట్టుకు ఉస్మాన్‌గంజికిమధ్యనున్న ఖసీజంగు గల్లీలో ఏర్పాటైయున్నది. దానిలోని విశేషమేమనగా ఆపాఠశాలలో తెలుగు పిల్లలకు మంచిసౌకర్యములుకలవు. ప్రైమరీతరగతిలో అంతా తెలుగే కలదు. మైనాస్థాయి తరగతులకు అవసరముగు ఉర్దూ ఇంగ్లీషుకూడా చెప్పింపబడుచున్నది. మంచి యుపాధ్యాయులను ఏర్పాటు చేసినాము. విద్యార్థులచదువును అభివృద్ధిమొదలైన విషయాలనుగూర్చి అప్పుడప్పుడు తల్లిదండ్రులకు తెలుపబడుచుండును. హైస్కూలుభాగములోకూడా తెలుగు ద్వితీయభాషగా చదువగోరువారికి మంచిఏర్పాటు కలదు. మొత్తముపై ఆంధ్రబాలురకు ఇది మంచి విద్యాసంస్థగా ఏర్పాటైయున్నది. చాంబాగు, పీల్ఖానా, గోషామహల్, వడ్లబస్తీ, గ్రూపుబజారు, ఉస్మాన్‌గంజి, బేగంబజారు, ష్టేషన్‌రోడ్డు, ఈ ప్రదేశాలలోనుండు వర్తకులు, మున్నూరువారు కొమట్లు, గోలకొండవ్యాపారులు, దర్జీలు, మున్నగు తెలుగువారందరున్నూ తమ బాలురను ఈపాఠశాలకు పంపి లాభముపొందగలరు. తమ బాలురకు అవసరమగు అభివృద్ధులను తల్లిదండ్రులు విచారించుకొనుచు మాసేవను పొందగలరు. సగరాంధ్రులు హైపాఠశాలను దమదిగా భావించి సంఘమభిమానమును వహించినచో కొంతకాలానికి ఆంధ్రులకున్నూ ఈపాఠశాల ఒకవిద్యాకేంద్రముగా ఏర్పడగలదు. ముందుకెల అనుగ్రహములో ఒక్కటెనుకున్నారు. తెలుగువారు తమ బాలురను విధిగా తప్పకుండా పై పాఠశాల కంపుడురని ప్రార్థించుచున్నాము.

ఇట్లు
సురవరము ప్రతాపరెడ్డి
కార్యదర్శి.

రాజకీయ నిర్బంధితుల విడుదల

౧౫మేనెలా౧౩నాడు హైద్రాబాదుప్రభుత్వమువారు ౧౫మందిరాజకీయ నిర్బంధితులను ఆకస్మాత్తుగావిడుదలచేయుటకు నిశ్చయించి తెలుపు అధికారికాజ్ఞనిచ్చిరి. అందుచేత రామకృష్ణప్రసాద్, ప్రాణేశాచార్య, లాల్జిమంత్రి, అన్నాసాహెబ్ వాలూజ్కర్, ఆర్.కే. దేశపాండ్యా, మహాజన్, శ్రీనివాసరావుహనమ్లాన్, ఖోడవీ, నాగూరావు, చేవరాంపటేపాల్కా, ఫాలే, జే.కే.పారాశే, రావుగోపాలగారలు విడుదలఅయిరి. కిరిని ఏమరుగేకుండా వదలివేసినారు. మొత్తం ౨౭మంది నిర్బంధించియుండిరి. ఇంకా౧౨మంది వదలలేదు.

ప్రకటన

ఖమ్మంమెట్టు తాలూకా సంఘ ఎన్నికలు జరుపుటకు ౫-౬-౪౩ తారీఖున సహాయకసభ కమిటీలో ౧౧-౬-౪౩ తేదీన జానకీపురమందు జరుపుటకు నిశ్చయింపబడెను. కాని జిల్లాసంఘంవారు, శ్రీయుత కాలిపాక శివకామరావుగారు ఆనాడు స్థాయిసంఘమునకు వెళ్ళవలసియున్నదికనుక ఎన్నికలు ఆపవలసినదని ఆజ్ఞఇచ్చిరి. అందువలన ఆతేదీన ఎన్నికలు జరుగవు. సభ్యులకు నిరాశకలిగినందులకు నన్ను క్షమించగలరని ప్రార్థించుచున్నాను.

ఇట్లు,
చిరావూరి లక్ష్మీనరసయ్య
తాలూకాసంఘ కార్యదర్శి

ద: ఆం: మహాసభ ఆహ్వానసంఘసమావేశము

హై: (స్వంత) హైదరాబాదు (దక్కను) ఎండ్ ... తేదీ

మహాసభాహ్వానసంఘము లింగంపల్లినుండి లేఖోపన్యాస జ్ఞానమార్పినపిదప మొదటిసమావేశము శ్రీ జయ సూర్యగారి అధ్యక్షతలో జరిగెను. కొన్ని ముఖ్యవిషయములపై చర్చలుజరిగెను.

[illegible]

నేను క్రామేడును కాను

నల్లగొండజిల్లానుండి ప్రచురింపబడిన స్థాయి సంఘ సభ్యులైన అన్నెవేసన్ని వెంకటరామారావు అనువారు ఈక్రిందివిధముగా మాకు వ్రాసినారు. యథార్థముగా వారిని ప్రకటించుచు మే మంగీకరించినందున వారికి ఆగ్రహము కలిగినందుకు విచారపడక తప్పదయ్యెను.

"నా పేరును క్రామేడునుగా ఉపయోగించి ప్రకటించినారు. ... [illegible] ... ప్రకటించవలసినదని కోరుచున్నాను."

ఇట్లువిధేయుడు,
అ. వెంకటరామారావు దేశముఖు
దేశపాండ్య

[illegible] ... సంతోషముతో ప్రకటించినాము.

మొమీనాబాదు-జీవరుకోడ్డు

[illegible] (అ.కె)

కాలికవృద్ధ గర్భాధాన యత్నము

పోలీసులు నిరోధించుట

(స్వంత)

[illegible]

"ఆంధ్రసంగీతసాహిత్యాల గతి యేమి?"

ఆంధ్ర సోదరీసోదరులారా!

వైశాఖ కృష్ణ ౧౧-౫-౧౯౪౩ తేదీన ప్రకటింపబడిన "గోలకొండపత్రిక" యందు, "ఒక ఆంధ్రసంగీతసాహిత్యాభిమాని" వ్రాసిన లేఖ నా దృష్టి నాకర్షించినది. సదరులేఖకు, ఆంధ్రుల తరఫున, సకాలములో పత్రికాముఖమున లేవదీసినందులకు ఎంతయు కృతజ్ఞత చూపవలయును.

మనవ. నిజాంరాష్ట్రములో తెలుగువారు పెక్కు మంది ఆంధ్రులున్నారు. ... [illegible]

ఎం. సర్వారావు,
బి.ఏ., ఎల్.ఎల్.బి.,
అడ్వొకేట్.

వెర్రివెంగళప్ప కపిలకట్టు

దశవహాంధ్ర మహాసభ ఆరు సార్లు సభ జరిగించెను. అయితే ఈరెండేండ్లనుండి ఆ మహాసభవారు సభ ఎక్కడను ప్రకటించుట లేదు. ...

[illegible]

నిజాంరాష్ట్రమున ఆంధ్రభాషాసేవ

దేవులపల్లి రామానుజరావు, బి. ఎ

[illegible]

చందా వివరాలు
సంవత్సరము చందా 6 రూపాయలు
ఆరు నెలలకు „ 3-8-0 „
బ్రిటిషిండియాలో సం॥ చందా కల్గాను
విడి ప్రతిక 0-1-6
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక

Golkond. Patrik:

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No 4 | *Published on everv Mond: and Thursday H: d. rabad Dn* | 20—5—1[illegible]

విదేశాల విశేషాలు

సంయుక్త అమెరికా రాజ్యముల లోకాలిటీయగు యురుగ్వేయొక్క ప్రధానపట్టణము యురుగ్వే ప్రభుత్వమువారు [illegible] మైత్రిని త్రెంచుకొనిరి.

అట్లాంటిక్ సముద్రములో పనుపుర గాపోవుచుండిన కొన్ని బ్రిటీషుసామగ్రినౌకలపై జర్మనులయొక్క జలాంతర్గాములు [illegible] బ్రిటిషు సామగ్రినౌకలను, కనడావారినౌకలు [illegible] బ్రిటిషు సామగ్రినౌకలను రక్షించినవి.

పసిఫిక్ ప్రదేశము

పసిఫిక్ ప్రదేశములో ఆస్ట్రేలియాచుట్టు సముద్రములో జపానీయులజలాంతర్గాముల విజృంభణ ఇపుడు ఎక్కువయైనది. ఇటీవల ఆస్ట్రేలియా మిత్రమండలివారినౌకలు [illegible] జపానీయుల జలాంతర్గాములు ఎక్కువగా ఆస్ట్రేలియాతీరప్రాంతముననే కలిగించుచున్నవి. [illegible]

[illegible] ఇటీవల బ్రిటీషుసైనిక [illegible] జపానీయులు బ్రోత్తదండయాత్రను ప్రారంభించవచ్చునని ఒక సైనికాధికారి [illegible] తెలిపినారు.

న్యూగినీలో ముబ్బో ప్రదేశములో జపానీయసేనల స్థానాలను [illegible] ఆస్ట్రేలియా మిత్రమండలివారిసేనలు పట్టుకొనినవి. [illegible] 3 మైళ్ళ దూరములో నున్నవి జపానీయుల సేనలు [illegible] గ్రీనుహిల్ ప్రదేశములో పోరాటము జరుగుచున్నది. జపానీయుల సేనలు [illegible] 30 మైళ్ళ [illegible] జపానీయసేనలు వచ్చిచేరినవి.

[illegible] ప్రదేశములో గ్వాడల్ కెనాల్ [illegible] 30 మైళ్ళ దూరాన రస్సెల్ దీవులను అమెరికను సేనలు [illegible] ఇపుడు ప్రకటింపబడినది. [illegible] దీవులు [illegible] 20 మైళ్ళ విస్తీర్ణముగలిగి యున్నవి. [illegible]

[illegible] అల్యూషియన్ [illegible] కిస్కా [illegible] దీవుల [illegible] అమెరికనులు ఆక్రమించినారు. [illegible] అమెరికనులు ఆక్రమించినారు.

[illegible] అమెరికనులు అల్యూషియన్ దీవులలో జపానీయుల [illegible]

అల్యూషియన్ దీవులలోని [illegible] అమెరికనుల [illegible] అమెరికావారి జలాంతర్గాములు [illegible] ముంచివేసినారు. [illegible] ఈ లెక్కలను అమెరికా సంయుక్తరాష్ట్రప్రభుత్వపు నౌకాశాఖవారు [illegible] ప్రకటించినారు.

రూజ్వెల్టుగారికి ఫిలిప్సు నివేదనము

వాషింగ్టన్, మేనెల

ఇండియానుండి విలియం ఫిలిప్సుగారు అమెరికా సంయుక్తరాష్ట్రమునకు పోయినతర్వాత రూజ్వెల్టుగారినిదర్శించి భారతదేశరాజకీయపరిస్థితిని తెలిపినారు. ఫిలిప్సుగారు ఇపుడు బ్రిటిషు, అమెరికను రాయబారులనుకలిసి ఇండియానుగురించి తనఅభిప్రాయములను వారలకు వివరించుచున్నారు.

వాలెస్ గారు, ఫిలిప్సుగారును, చర్చిల్ గారును రూజ్వెల్టుగారును లార్డుహాలిఫాక్సుగారును భారతదేశమునుగురించి అనేకవిషయములను చర్చించినారు.

రూజ్వెల్టుగారు విలేఖరులతో సంభాషించినపుడు ఫిలిప్సుగారితో తమ జరిగినసంభాషణమునుగురించి ఏమియుబయటపెట్టుటకు ఇష్టపడ్డారు. ఫిలిప్సుగారుతిరిగి ఇండియాకు పోవచ్చునని తాననుకొనుచున్నట్లుమాత్రము చెప్పిరి.

[illegible] భారతీయులను, అమెరికనులును గాంధిగారిని వదలిపెట్టవలెననియు, ఇపుడు భారతీయులకు స్వాతంత్ర్యమునివ్వవలెననియు కోరుటకై చర్చిలుగారివద్దకు [illegible] యత్నించుచున్నారు.

ముసల్మాను సంస్థానాలలో కలిసిపోరాదు

హిందూ తాలూకాదారులకు హిందూమహాసభ సూచన

[illegible], మేనెల

అఖిలభారత హిందూమహాసభయొక్క కార్యనిర్వాహకసమితి వీరు సావర్కరుగారి అధ్యక్షతన సమావేశమై హిందూతాలూకాదారులు, రాజ్యాలు ప్రక్కనుండే పెద్ద ముస్లింసంస్థానాలలో ముఖ్యముగా [illegible] కలిసిపోవుట తమకుసమ్మతముకాదని తీర్మానమును ఆమోదించెను. [illegible] సంస్థానములో [illegible] ముసల్మానులసంఖ్య ప్రతిశతము [illegible] ముసల్మానులకు యివ్వబడియున్నవని, [illegible] హిందూప్రదేశాలను ప్రక్కనుండు హిందూసంస్థానాలతో చేర్చవలెననియు ఆ తీర్మానములో కోరబడెను.

తెలంగాణ కబుర్లు

దసరా సెలవులు హైదరాబాదులో గడుపుదామని జిల్లానుండి వచ్చిన హనుమంతు అనే దోస్తుతో కలిసి మజహర్ ఒక హోటలులో దూరాడు. చక్కగా వెచ్చగాయుండే ఒక మూలన చిన్న టేబుల్‌వద్ద కూలబడి రెండుప్యాలీలకు ఆర్డర్ యివ్వగానే సిద్ధముచేసి తీసుకొచ్చాడు పిల్లవాడు. మెల్లెమెల్లెంగా త్రాగుతూ హనుమంతు బ్రిటిషిండియాలో జరుగుతూ యున్న విచిత్ర ఘటనలనుగూర్చి చెప్పటం మొదలెట్టాడు. మజహర్ కొంచెంసేపు నెమ్మదిగావిని 'హైద్రాబాదు రాష్ట్రప్రజాక్షేమ సంఘాన్ని' గురించి నీవు విన్నావాకి అన్నాడు.

హనుమంతు:- "ఆ! విన్నా. కాని అది నిజమనేమ్మకోలేను."

మజహర్:- "అదా! గుండాలుచేయు విధ్వంసక కృత్యాలను అరికట్టుటకై పుట్టుకొన్న ఒక సంఘము.

హనుమంతు:- "విధ్వంసక కృత్యాలా! మంచిదానివే. మనరాష్ట్రములో ఎక్కడివయ్యా ఆ పనులు. యిదివరకు లేవు, ముందు యుండవు గూడా."

మజహర్:- "నీవు వట్టి అమాయకుడివి. మంచి ఆరోగ్యముగా ఉన్నప్పుడే కొన్ని వ్యాధులకై టీకాలు ఎందుకు తీయించుకొంటారు! ఎందుకంటే జరిగాకముందే నిరోధమే మేలు గదా."

హనుమంతు:- "అంటే, అటువంటికేమైనా జరుగుటానికి కొంచెమైనా అవకాశము లేకుండా చేయుటానికి ప్రజలను తయారు చేయుచున్నారన్న మాట"

మజహర్:- ఆ! సరిగాగ్రహించావు. ఈవిధ్వంసకుడు శత్రువుకంటె గూడా అపకారి. ఎందుకంటే మనకు తెలియకుండా హఠాత్తుగా పనిచేస్తాడు. అతన్ని పట్టుకోవటం కష్టము. అందుకొరకే ముందుగా జాగ్రత్తపడియుండాలి. ముందుగా తెలిస్తే ప్రతిఘటించడం సులభం."

హనుమంతు:- "నీవు చెప్పినదంతా ఒప్పుకొంటాను. కాని యీ విధ్వంసక కార్యాలు ఎందుకు చేస్తున్నారో నా బుర్రబద్దలైనా అర్థంకావడంలే."

మజహర్:- "ఇది బుద్ధిహీనులైనవారిపని అనుకొంటాను. సుఖముగా జీవనముగడుపలేక, విధ్వంసక పనులుచేసి సంతోషించేవారి పనులు."

హనుమంతు:- అటువంటివాండ్లు యీ ప్రపంచములో ఉంటారని నేననుకోను- వారు సంఘద్రోహి సంఘ అభిప్రాయములకు ద్రోహులు"

మజహర్:- "వాస్తవము. రైలుపట్టాలు తొలగించి అందమైనభవనాలకు అగ్గిపెట్టి, వృత్తివ్యాపారాలకు [illegible] నానాకష్టాలు కలిగించేవారిని ఏమంటావు."

హనుమంతు:- మరియిలాంటి దుర్మార్గాలకు ప్రతిగా మనము ఏమిచెయ్యాలి.

మజహర్:- ఏమున్నది. హైద్రాబాదురాష్ట్ర ప్రజాక్షేమసంఘమువారు చేయుచున్నారో అదే. అట్టి దుర్మార్గులవలన ఏమికష్టనష్టములు గల్గునో తెలిపి, తమరాష్ట్రాన్ని, తమసోదరులయొక్క ధనప్రాణములను నిర్వర్తించేలా చేయవలెను.

హనుమంతు:- నేను మాజిల్లాకు పోగానే మాజిల్లావాసులందరిలో యీ ప్రబోధము చేస్తా"

మజహర్:- "శహబాష్! యిప్పుడర్థమైందా హైద్రాబాదు రాష్ట్ర ప్రజాక్షేమ సంఘమంటే ఏమిటో?"

హనుమంతు:- "చక్కగా"

అంతలోనే మజహర్ చాయ్ ఖాళీచేశాడు. దోస్తులిద్దరూచాహానా నుంచిబయటకు వెళ్లారు.

హైద్రాబాదురాష్ట్ర ప్రజాక్షేమ సంఘము వారిచే ప్రకటింపనైనది

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B. A., B. L.